క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

కాటారం: మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను నేడు(బుధవారం) వేలం వేయనున్నట్లు కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య తెలిపారు. పలు రకాల వాహనాలు వేలానికి ఉన్నాయని వేలంలో పాల్గొనే వారు 50శాతం సొమ్మును ముందస్తుగా డిపాజిట్ చేయాలని మిగితా సొమ్ము వాహనం దక్కించుకున్న తర్వాత చెల్లించాలని సూచించారు. తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని ఎక్సైజ్ ఎస్సై పేర్కొన్నారు.

నేడు పుస్తకావిష్కరణ

భూపాలపల్లి అర్బన్: జయశంకర్ సరస్వతి సమితి ఆధ్వర్యంలో రుపొందించిన శ్రీ మహాసరస్వతి శతకం పుస్తక ఆవిష్కరణ నేడు (బుధవారం) ఆవిష్కరించనున్నట్లు సరస్వతి సమితి వ్యవస్థాపకుడు గడ్డం లక్ష్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌హౌజ్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిద్దారెడ్డి హాజరుకాన్నునట్లు తెలిపారు.

చైనామాంజా విక్రయిస్తే చర్యలు



టేకుమట్ల: పతంగులు ఎగుర వేసేందుకు సాధారణ దారాలనే వ్యాపారులు విక్రయించాలని, చైనా మాంజా విక్రయిస్తే జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తామని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లోని వ్యాపార సముదాయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాంజా అత్యంత ప్రమాదకరమని, వాహనదారులు ప్రయానించే సమయంలో ఎదురుగా వస్తే చర్మం తెగిపోయి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. మనుషులకే కాకుండా పక్షులకు సైతం ప్రాణాంతకమన్నారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు మహేందర్, నాగరాజు, హరికృష్ణ ఉన్నారు.

అబాకస్‌లో విద్యార్థి ప్రతిభ



గణపురం: అలమా అబాకస్ వరల్డ్ వైడ్ కాంపిటీషన్ 2025లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పరీక్షల్లో చెల్పూరు కేటీపీపీ డీఏవీ స్కూల్‌కు చెందిన విద్యార్థి హితాన్ష్ ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 5న హైదరాబాద్‌లో నిర్వహించిన 5 నిమిషాల అబాకస్ పరీక్షల్లో 75 సమస్యలు పరిష్కరించి విజేత అయ్యాడు. దేశ, విదేశాల నుంచి పాల్గొన్న ఈ అంతర్జాతీయ అలమ అబాకస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు అలమ అబాకస్ భూపాలపల్లి శిక్షకులు రాణి, వంశీ తెలిపారు. ఈ మేరకు నిర్వహకులు బహుమతిని ప్రదానం చేశారు.

కమిటీ ఎన్నిక



టేకుమట్ల: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ గ్రామ కమిటీని మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడి నిమ్మల స్వామి, ప్రధాన కార్యదర్శిగా మాదారపు ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా తుమ్మల నాగరాజు, మేకల మొగిళి, సహాయ కార్యదర్శిగా సరికొమ్ముల ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా బూస శ్రీనివాస్, కోశాధికారిగా మాట్ల వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా రాములు, తిప్పరవేని రాజయ్య, శెట్టి మొగిళి, వేమ వీరయ్య, రాం కుమారస్వామి, మచ్చ పోశాలును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆది రఘు, బొడ్డు సదానందం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలం గోపాలపూర్‌లో..



చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండా కృష్ణ, ఉపాధ్యక్షులుగా మాట్ల భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గొవింద నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ్ సదయ్యను నియమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, పిట్ట సురేష్, రాజేందర్, మడికొండ రవీందర్ రావు, కాత్రివుల కుమార్, దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల నివారణకు బాటలు

- వరి సాగుపై ఏఈఓ సునీల్‌కుమార్ రైతులకు సూచనలు



కాలిబాటలు (పాయలు) తీసిన వరి పంట



వరి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ సునీల్‌కుమార్

వెంకటాపురం(ఎం): వరినాట్లు వేసిన తర్వాత సమగ్ర సస్యరక్షణలో భాగంగా వరి పంటకు చీడ పీడల నివారణ కోసం పొలంలో కాలిబాటలు (పాయలు) తీయడం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి పోలెపాక సునీల్ కుమార్ తెలిపారు. మండలంలోని రామాంజాపూర్ పరిధిలో సాగు చేస్తున్న వరినాట్లను పరిశీలించి పొలంలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.

రైతులకు ఏఈఓ సలహాలు

వరినారు దగ్గరగా నాటిన పొలాల్లో చీడపీడల సమస్య ఎక్కువగా ఉంటుంది, కావున మరీ దగ్గరగా మొక్కలు నాటకుండా చూసుకోవాలి. నాటు వేసిన 10 నుంచి 15 రోజుల్లో పొలం మధ్యలో కాలిబాటలు తీయాలి. ప్రతి రెండు మీటర్లకు 20 నుంచి 25 సెంటీమీటర్ల వెడల్పుతో తూర్పు పడమరగా మొక్కల మధ్య పాయలు తీయాలి. ఇలా చేయడంతో పైరుకు నీరు పారించడం, అవసరం లేనప్పుడు నీటిని తీసివేయడం సులువుగా ఉంటుంది. ముఖ్యంగా మురుగు నీటి నిల్వ తగ్గుతుంది. నడవడానికి, రసాయన ఎరువులు పిచికారీ చేయడానికి సులువుగా ఉంటుంది. పాయలు ఉంటే అధిక మోతాదులో గాలి, సూర్యరశ్మి మొక్కలకు అందడంతో తగినంత ఆక్సిజన్ లభించి కిరణజన్య సంయోగక్రియ జరిగి పంట బాగా ఎదగడంతో పాటు ఎక్కువ పిలకలు ఏర్పడతాయి. పాయలు ఏర్పాటు చేయడం ద్వారా సుడిదోమలుగా పిలిచే బూడిద రంగు దోమ, తెల్లదీపపు పురుగు, పచ్చ దోమ తగ్గుతుంది.

క్రీడలతో మానసిక ప్రశాంతత

- మంత్రి సీతక్క



తాడుగుంజుడు ఆటలో పాల్గొన్న మంత్రి సీతక్క, ఎస్పీ శబరీష్

ములుగు రూరల్ : నిత్యం శాంతిభద్రతల సంరక్షణలో ఒత్తిడికి గురవుతున్న పోలీసులకు క్రీడలు ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని జాకారం పోలీస్ ట్రెయినింగ్ సెంటర్‌లో పోలీస్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసులతో కలిసి తాడుగుంజుడు ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖలో పనిచేసే వారికి ఫిట్‌నెస్ ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల రక్షణతో పాటు పోలీసులకు ఆరోగ్యం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ..ఐదు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడల్లో పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. క్రికెట్, వాలీబాల్, బ్యాట్మింటన్, చెస్, క్యారమ్, రన్నింగ్ నిర్వహించామని చెప్పారు. గెలుపొందిన విజేతలకు మంత్రి సీతక్క, ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, డీఎస్పీలు రవీందర్, కిషోర్, సీఐలు, ఎస్సైలు, పోలీసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ములుగు : తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం రాష్ట్ర మంత్రి సీతక్క ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడు సారంగపాణి, ఆయా మండలాల అధ్యక్షులు పర్వతాల భిక్షపతి, పోశెట్టి రామారావు, పర్వతాల సతీష్‌కుమార్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

‘గిరిజనేతరులపై చర్య తీసుకోవాలి’



సమావేశంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

మంగపేట : ఆదివాసీ, గిరిజన ఇసుక క్వారీ సొసైటీలను రైజింగ్ కాంట్రాక్టర్ పేరుతో చేజిక్కించుకుని పెత్తనం చెలాయిస్తూ గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్న గిరిజనేతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఆ సంఘం అత్యవసర సమావేశం మల్లూరులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆదివాసీ, గిరిజన ఇసుక క్వారీ సొసైటీలు పేరుకు మాత్రమే ఉన్నాయని పెత్తనం మొత్తం గిరిజనేతరులదే అని చెప్పారు. రైజింగ్ కాంట్రాక్టర్లు మొత్తం గిరిజనేతరుల కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైజింగ్ కాంట్రాక్టర్లు ట్రైబల్ సొసైటీల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులకు గ్రామ అభివృద్ధికోసం ఇవ్వాల్సిన డబ్బులను ఇవ్వకుండా గిరిజనేతరులు వారి రాజకీయ పలుకుబడితో అడ్డుకుంటున్నారన్నారు. అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి గిరిజన ప్రాంతంలోని ఖనిజ సంపదను అక్రమంగా దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకుంటున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకునేంత వరకు ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ పోరాటం కొనసాగిస్తుందన్నారు. సమావేశంలో జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, నాయకులు తోటెం నర్సింహారావు, పొదెం నాగేష్, అన్నెబోయిన సమ్మయ్య, నల్లెబోయిన లక్ష్మణ్‌రావు, తోలెం సుధాకర్, కొమరం రవి, మారబోయిన గోవర్ధన్, పిట్టల సారయ్య పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మండలంలోని బందాల, పోచాపూర్, బొల్లెపల్లి గ్రామాల్లోని గిరిజన ప్రజలకు మంత్రి సీతక్క చలి దుప్పట్లను పంపిణీ చేశారు. మంగళవారం పోచాపూర్ గ్రామంలో ప్రజా దర్బార్‌కు హాజరైన సందర్భంగా మంత్రి సీతక్క చలి దుప్పట్లను పంపిణీ చేశారు. మిగత మూడు గిరిజన గ్రామాల్లోని 400 మందికి కూడా దుప్పట్ల పంపిణీ బాధ్యతలను గ్రామపెద్దలకు అప్పగించింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి ఏటా చలికాలంలో వృద్ధులకు చలి దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని ఈసారి కూడా పంపిణీ చేశామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న యూనియన్ బాధ్యులు

వాజేడు : ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజ్‌కుమార్‌ను వాజేడు ఆటో యూనియన్ బాధ్యులు మంగళవారం శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు. శాంతిభద్రతల విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని వారు ఎస్సైకి చెప్పారు.

ధరణి ఆపరేటర్ బదిలీ

వాజేడు : వాజేడు తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్‌గా పని చేస్తున్న మంతెన భార్గవ్ ఏటూరునాగారానికి బదిలీ అయ్యారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ రాహుల్ చంద్రవర్మ, ఆర్ఐ కుమారస్వామి, సహచర సిబ్బంది ఆయనను శాలువా కప్పి సన్మానించారు.

కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నాం..

- బీజేపీ మండల కన్వీనర్ సతీశ్

గోవిందరావుపేట : హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల కన్వీనర్ మార్క సతీశ్ తెలిపారు. పస్రాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన.. కాస్త ప్రజా రోదనగా మారిందని ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకో కొత్త నాటకం తెరపైకి తెస్తోందని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతరేస్తారని హెచ్చరించారు. దాడి చేసిన వారు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి దేవేందర్ రావు, జాడి వెంకట్, రవీందర్ రెడ్డి, సాంబశివరావు, సుధాకర్ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, సురేష్, బాబురావు, రాజన్న, భాను తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని పార్టీ తరఫున ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వెంబడి నవీన్ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు.

మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న జెజ్జరి దామోదర్

వాజేడు: వాజేడు, పూసురు గ్రామల మధ్యన ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు హక్కు పత్రాలను ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జెజ్జరి దామోదర్ డిమాండ్ చేశారు. మంగళవారం గుడిసెల ప్రదేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సర కాలంగా గిరిజన, దళిత, బలహీన వర్గాల ప్రజలు గుడిసెలను వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు పేదల గూడుపై దృష్టికి కేంద్రీకరించి కూల్చి వేతలకు సిద్ధం అవుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పాయం కుమారి, శాంత కుమారి, కృష్ణ బాబు, రామ లక్ష్మి, సీత తదితరులు ఉన్నారు.

అసంపూర్తిగా రోడ్డు మరమ్మతు పనులు

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ సతీశ్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలకేంద్రం నుంచి ఎదిర వరకు చేపట్టిన ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతు పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ.. ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతుల కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించిన నేటి వరకు పనులు పూర్తి కాలేదన్నారు. రెండు సంవత్సరాల నుంచి రోడ్డు పనులు పూర్తికాక పోవటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి రాంబాబు, సరస్వతి, అశోక్, శైలజ, శిరీష, అర్జున్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఏటూరునాగారం : కారు, ద్విచక్ర వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్, ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ట్రెయినీ ఎస్సై సాయి, సిబ్బంది, లెక్చరర్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



సమీక్షలో మాట్లాడుతున్న గోపాల్‌రావు

గోవిందరావుపేట : మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్యాధికారి చంద్రకాంత్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని వార్డులను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలతో సమీక్ష చేసి వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మానిటరింగ్ సూపర్‌వైజర్ సంపత్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్లు అంకితభావంతో పనిచేయాలి



ములుగు: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీఈఓ పాణిని తదితరులు



ఏటూరునాగారం: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ మల్లయ్య, ఉపాధ్యాయులు

- డీఈఓ పాణిని
- ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



వాజేడు: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు

ములుగు : స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లాకేంద్రంలో తన కార్యాలయంలో డీఈఓ పాణిని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శిరుప సతీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం కృష్ణయ్య, ఏసీజీఈ అప్పని జయదేవ్, సెక్టోరియల్ అధికారులు గుల్లపల్లి సాంబయ్య, అర్షం రాజు, రమాదేవి, సైకం శ్రీనివాస్‌రెడ్డి, డీసీఈబీ సహాయ కార్యదర్శి యాసం విక్రం, ఆడిటర్ మనోహర్‌రావు, సంఘం మండల అధ్యక్షుడు మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి దేగల రమేష్, కార్యవర్గ సభ్యులు అజ్మీరా దశరథం, మూడు కసన్ సింగ్, వంక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

ఏటూరునాగారం : ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని మండల విద్యాశాఖాధికారి కొయ్యడ మల్లయ్య అన్నారు. మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ సంఘం నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి.రాజు, పల్లె నాగరాజు, ప్రధాన కార్యదర్శి భూక్యా సారంగపాణి, ఉపాధ్యాయులు సాంబయ్య, ధర్మరావు, రమణ, వెంకటేశ్వర్లు, జాకీర్, సులోచన, జయశ్రీ, రవళిక, మాధవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్..

వాజేడు : పీఆర్‌టీయూ టీఎస్-2025 సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. వాజేడు ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆనందరావు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరగం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ కంచు ప్రభాకర్, దామోదర్, స్వరూప్ సింగ్, రాజేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఏటీప టీఎస్ క్యాలెండర్..

ఏటీప టీఎస్-2025 సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు భద్రి, నాగేంద్ర ప్రసాద్, నర్సింగరావు, రాజేంద్రప్రసాద్, పార్వతి, లక్ష్మి నారాయణ, యశోద, సుమలత తదితరులు ఉన్నారు.

వెంకటాపురంలో కమ్ముకున్న పొగమంచు



మన్యంలో మంచు దుప్పటి

వాజేడు: మన్యంలో మంచు దుప్పటి పరుచుకుంది. ఉదయం నుంచే పొగమంచు కమ్ముకుని ఆహ్లాదాన్ని పరిచింది. మంగళవారం మండలం కేంద్రంలో పొగమంచు సుమారుగా రెండు గంటల పాటు కురిసింది.

వెంకటాపురం(కె) : మండల కేంద్రంతో పాటు చొక్కాల, మార్కెట్ యార్డు రోడ్డులో మంగళవారం తెల్లవారు జామున పొగమంచు చూపరులను ఆకట్టుకుంది. శివాలయం రోడ్డు, చొక్కాల రోడ్డులో మంచు దుప్పటి అలుముకుని ఉంది. కాగా చలితీవ్రత పెరుగుతుండటంతో మంటలు వేసుకోని ప్రజలు చలి కాగుతున్నారు.




వాజేడు: డబుల్ బెడ్రూం ఇళ్ల సమీపంలో..



వెంకటాపురం: చలికాగుతున్న యువకులు

నర్సింహారావుకు ఘన నివాళి



వెంకటాపురం(కె): మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తాటి నర్సింహారావు వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉయిక శంకర్ మాట్లాడుతూ.. తాటి సాంబశివరావు ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడని తెలిపారు. ఈనెల 20న ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట జీఓ నంబనర్ 3ను చట్టం చేయాలని కోరుతూ చేపట్టనున్న ధర్నాను ఆదివాసీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, అర్జున్, సమ్మయ్య, గోపి, జగన్, రజిని, సుధాకర్ తదితరులు ఉన్నారు.